ఈనాడు తమిళనాడు
బుధవారం 6 ఫిబ్రవరి 2019

# మృతదేహాలను భద్రపరిచేందుకు కొత్త విధానం

**టీనగర్, న్యూస్‌టుడే:** శిక్షణ సమయంలో వైద్య విద్యార్థులకు హాని కలగకుండా సరికొత్త విధానాన్ని నగరంలోని శ్రీ రామచంద్ర ఉన్నత విద్య, పరిశోధన కేంద్రం అందుబాటులోకి తీసుకురానుంది. వారి కోసం మృతదేహాలను ఈ విధానం ద్వారా పలు రోజులు భద్రపరచడంతోపాటు మళ్లీ ఉపయోగించి శిక్షణ పొందవచ్చని కేంద్రం అనాటమి నిర్వాహకులు విజయసాగర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణంలో శిక్షణ పొందాలన్న ఉద్దేశంతో ఈ మేరకు వసతులు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మృతదేహాలను వైద్య చదువుల కోసం భద్రపరిచేటపుడు ఫార్మలిన్ అనే రసాయన పదార్థాన్ని ఉపయోగిస్తారన్నారు. ఈ పదార్థం క్యాన్సర్ తదితర రోగాలకు దారి తీస్తుందని తెలిపారు. బుధవారం జరుగనున్న సదస్సులో కొత్త విధానాన్ని పరిచయం చేయడంతో పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.